


2 లో..

ఆగ్రో ఎంప్లాయిస్ నూతన కార్యాల ప్రారంభోత్సవం.

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 27 అక్టోబర్ 2025 పేజీలు : 14

## ఉత్తమ గేయ రచయితగా డాక్టర్ ఎర్ర హరికిషన్ ఎంపిక




**తుంగతుర్తి, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):**

ఉత్తమ గేయ రచయితగా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ ఎర్ర హరికిషన్ ఎంపికయ్యారు. ఈయన రచించిన, అమ్మా ఓ భారతమ్మ, గేయానికి సంస్కృతి విలువలు అందించే సంచార జాతుల కళా ప్రదర్శన విభాగం ఉత్తమ గేయంగా ఎంపిక చేసింది, దీంతో వీరు గజ్వేల్ లో ఆదివారం జరిగిన సంచార జాతుల సమరసత ఉత్సవంలో భాగంగా మీరు రచించిన గేయానికి ప్రథమ బహుమతిగా ప్రకటించి అఖిల భారత సంచార జాతుల సంచాలకులు అప్పల ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా జ్ఞాపిక అంది ంచి నగదు తో పాటు శాలువాలతో సన్మానించారు.

## నైపుణ్యతను పెంపొందించేందుకే

# శిక్షణ కార్యక్రమం

## అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26(ప్రజాజ్యోతి):**

నైపుణ్యతను పెంపొందించేందుకే దివ్యాంగులకు విద్య బోధించుటకు శిక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కాసరబాద అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ మద నాచారి అన్నారు.నైపుణ్యత పెంపొందించడంలో భాగంగా దివ్యాంగులకు విద్యా బోధించుటకు శిక్షకులకు శిక్షణ కార్యక్రమం ఈనెల 24, 25, 26న నిర్వహించినట్లు ఆదివారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాసర్ బాద్ రోడ్ లోని అపూర్వ పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ లో భాగంగా ఏడు సంవత్సరాలోపు సిఆర్ఈ 100 పాయింట్లు సాధించుట కోసము వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రత్యేక ఉపాధ్యాయులు, ఐఇఆర్పిలు,ప్రత్యేక శిక్షకుల ం,స్పెషల్ ఎడ్యుకేటర్లకు శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ పొందిన వారు పాల్గొన్నారు.రోజుకి 6 పాయింట్లు చొప్పున మూడు రోజులకు గాను18 పాయింట్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు.





## పట్టాలు మంజూరు

# చేయండి సారూ

### సబ్ కలెక్టర్ కు గిరిజనుల వినతి

**మిర్యాలగూడ, అక్టోబర్ 26,( ప్రజాజ్యోతి ):**

ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూముల్లో పట్టాలు ఇప్పించాలంటూ ఆదివారం అడవిదేవులపల్లి మండల తహసీల్ కార్యాలయానికి అకస్మాత్తుగా విచ్చేసిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ కు వినతి పత్రం...మిగతా 2లో

## ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటు కోసం

# భూమి పూజ



**మిర్యాలగూడ, అక్టోబర్ 26,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని 6 వ వార్డు ఇందిరమ్మ కాలనీ సుభాష్ నగర్ చౌరస్తాలో ఆదివారం వార్డు అధ్యక్షుడు అంబటి వెంకట కృష్ణ మిత్ర బృందం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, దివంగత నేత ఇందిరాగాంధీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం చేప ట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ...మిగతా 2లో



7 లో..

## తుఫాను నేపథ్యంలో ధాన్యం రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

# దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ నూతన కార్యాల ప్రారంభోత్సవం.

**కార్యాలయాన్ని ప్రారంభించిన అధ్యక్షుడు జావిద్**

**దేవరకొండ, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)**

దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని డిండి రోడ్డు మీనాక్షి ప్లాజాలో అధ్యక్షుడు షేక్ జావిద్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గౌరవాధ్యక్షులు రాజారాం, జాఫర్, మరియు అసోసియేషన్ ముఖ్య సలహాదారులు ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్ అఖిల్, మోహన్ రెడ్డి, నాగరాజు, ఏడ వెంకన్న, కోశాధికారి రాము, ప్రధాన సలహాదారుడు ఏక స్వామి, మరియు వెంకట్ కొబ్బరికాయలు కొట్టి నూతన కార్యాలయంలోకి ఆహ్వానించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ జావిద్ మాట్లాడుతూ అంచలంచలుగా అభివృద్ధి చెందుతున్న దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అలాగే ఇకముందు కూడా




సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క సభ్యుడు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. గౌరవ అధ్యక్షులు రాజారాం, జాఫర్ మాట్లాడుతూ అసోసియేషన్ సంబంధించిన కొంత స్థలాన్ని కేటాయించి నూతన భవన నిర్మాణానికి సభ్యులందరూ సహకరించాలని అలాగే నూతన భవన నిర్మాణం ఏర్పాటు చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఉపాధ్యక్షులు ఎర్ర విజయ్ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని నూతన భవన ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని సభాముఖంగా తెలియజేశారు. అలాగే అసోసియేషన్ సంబంధించిన సభ్యులు మరియు ఇతరులు సంస్థ గురించి మాట్లాడారు కార్యక్రమా నంతరం స్వీట్లు పంచుకుంటూ అసోసియేషన్ సభ్యులందరూ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజా జ్యోతి రిపోర్టర్ శంకర్, పాషా, బ్రహ్మారెడ్డి జెల్ల వెంకట్ , కొండల్, నరేష్, మరియు అసోసియేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటు కోసం భూమి పూజ

(మొదటి పేజీ తరువాయి)



అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,డిసిసి జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు , జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010లో ఇందిరమ్మ కాలనీకి శంకుస్థాపన చేయడం జరిగిందని,ఆనాటి నుంచి ఈనాటి వరకు అంచలంచలుగా ఇందిరమ్మ కాలనీ అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. ఇందిరమ్మ కాలనీలో ఉంటూ ఇందిరమ్మ విగ్రహం ఉండాలన్న సంకల్పం తో భూమి పూజ చేయడం జరిగిందన్నారు.తమ అభిష్టానికి సహకరించిన వారికి ప్రత్యేక అభినందనలను తెలియజేశారు.పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేద ప్రజలకు రెండువేల పైగా ఇళ్ల కు శంకుస్థాపన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.రేషన్ షాపుల ద్వారా పేదవారికి సన్న బియ్యం , 200 యూనిట్లు ఉచిత కరెంట్ , 500 కే సబ్సిడీగ్యాస్ , మహిళలకు ఉచిత బస్ సౌకర్యం , రైతు రుణమాఫీ,వరికి 500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనన్నారు.వారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు దేశిడి శేఖర్ రెడ్డి, ఎస్ కె జావిద్, పట్టణ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్,ఇందిరమ్మ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు .

# చెరువు చెర.. పట్టించుకోలేరా.....!

**నార్కట్ పల్లి, అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి ):**

అక్రమార్కు లుచెరువులను చరబడుతున్నారు. తాజాగా నార్కట్ పల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం సోమసముద్ర%శీ% చెరువు ఆక్రమణకు గురైంది. సర్వేనెంబర్ 818, 445 సర్వే నెంబర్లు మొత్తం 82 ఎకరాలు ఉండగా సుమారు 50 ఎకరాలు కబ్జాకు గురైందని గ్రామస్తులు తెలిపారు. చెరువు నుంచి బాట తీసి వెంచర్లో ప్లాట్లు విక్రయిస్తున్నారని ఆరోపించారు. అక్రమార్కులు హద్దు రాళ్లు పాతే క్రమంలో గ్రామానికి చెందిన నవీన్ అడ్డుకున్నారు. ఇంతకీ ఆ ఊరి చెరువు సేఫ్ గా ఉందా. అధికారులకు ఏమాత్రం పట్టింపు లేదా...



# పట్టాలు మంజూరు చేయండి సారూ సబ్ కలెక్టర్ కు గిరిజనుల వినతి

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారు జిలకరకుంటతండా,హోముతండకు చెందిన గిరిజన రైతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ఏళ్లుగా తాతల కాలం నాటి నుంచి కబ్జాలో ఉంటూ సాగు చేసుకుంటున్న సర్వే నేంబర్ 706,685గల భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ పూర్తి విచారణ జరిపి, త్వరలో మండలంలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామ న్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాగ్య నాయక్,(గ్రామస్తులు కొర్ర అశోక్, హుస్సేన్ నాయక్,దమ్ము నాయక్,లచ్చునాయక్, బిక్కునాయక్,బిక్షం,నాగ, రంగా, రమేష్ ,మధు,వేణు,మంగ్య,చిన్నబిక్కు తదితరులు ఉన్నారు.

# సామ ఫౌండేషన్ "గృహ నిర్మాణంకై సాయం"

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)**

మండలంలోని వంకమామిడి గ్రామనికి చెందిన ఎస్కె.సాబేర్ ఆర్థిక ఇబ్బందులతో ఇందిరమ్మ గృహ నిర్మాణం మధ్యలో ఆపేయడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి తన సామ ఫౌండేషన్ ద్వారా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్య, నాయకులు జింక జంగయ్య, మచ్చ కృష్ణ, ఉడుతల శేఖర్, కాసుల బాలరాజు, చెక్క వెంకటేశం, ఇరుకు పెంటయ్య, చుక్క యాదయ్య, మునుకుంట్ల ధనరాజ్, చెక్క జంగయ్య, బొడిగె శివ కుమార్, కుంభం లింగస్వామి, యనమల్ల యాదగిరి, చుక్క రమేష్, చెక్క లింగస్వామి, నకిరేకంటి నరసింహ, వడ్డేపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఏకపక్షంగా నన్ను బయటకు పంపింది..

**నిజామాబాద్,**

బీఆర్ఎస్ ఏకపక్షంగా తనను బయటకు పంపిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో అన్ని బాధ్యతలకు తాను రాజీనామా చేసి.. మళ్లీ జనం ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. ఎవరి పనితీరు ఏమిటో రివ్యూ చేసుకుని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయేది కాదని తెలిపారు. జనంబాటకు చాలామంది అండగా నిలుస్తున్నారని వ్యాఖ్యానించారు. జనంబాట చేపట్టిన తనపై ఓ ఎంపీ లేనిపోని ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు కవిత. ఇవాళ(ఆదివారం) నిజామాబాద్ జిల్లాలో రెండో రోజు కవిత జనంబాట కొనసాగుతోంది. మోపాల్ మండలం బైరాపూర్ గ్రామంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. ఆ ఎంపీ చిట్టా బయట పెడతా.. ఎంపీ అర్వింద్ రాజీనామా చేస్తే బీసీ బిల్లు అదే వస్తుందని చెప్పుకొచ్చారు. అతని చిట్టా త్వరలోనే బయట పెడతానని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను అణచి వేస్తోందని ఫైర్ అయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ కోసం జనంబాట పట్టానని ఉద్ఘాటించారు. ప్రతీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేపడతానని వివరించారు. మునిగిపోయే పడవ కాంగ్రెస్‌తో తనకేం ఏం సంబంధమని కవిత ప్రశ్నించారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి....

మీ రక్త దానంతో ఎంతోమంది ప్రాణాలకు ఊపిరి పోస్తుంది

యువత సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో చైతన్యం తీసుకురావాలి

నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి

యువశక్తి యువజన సంఘం నిత్యం సేవా భావంతో

ముందుకు సాగుతుంది

రక్తం దానం చేసిన

ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు ఐలాపురం నరేష్



**చిట్యాల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఆదివారం యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు ఐలాపురం నరేష్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు కీ.శే సిలివేరు చంద్రశేఖర్, కీ.శే కంబాలపల్లి నరేష్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించడం జరిగింది. రక్తదానం చేసిన యువకులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు. ప్రమాద సమయాల్లో ఎంతో మందికి రక్తం అవసరం ఉంటుందని, ఇలాంటి కార్యక్రమాలు ద్వారా అలాంటి వారికి సహాయపడుతుందని అన్నారు. యువత సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో చైతన్యం తీసుకురావాలి అని అన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువశక్తి యువజన సంఘం కి అభినందనలు తెలిపారు. సంఘం అధ్యక్షులు ఐలపురం నరేష్ మాట్లాడుతూ మా సంఘం సభ్యుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ, ముమ్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కాగా నల్లగొండ అపర్ణ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాదాపు 40 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శి మద్దిమధు, కార్యనిర్వహక అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శి చింతపల్లి ప్రవీణ్, కోశాధికారులు సిలివేరు పరమేష్, బొడ్డుపల్లి శ్రీను, బొడ్డుపల్లి ఉపేందర్, సభ్యులు ఆవుల మహేష్, నిమ్మనగోటి శ్రీనివాసు, ఎరుకొండ వెంకటేష్, సిలివేరు రిశ్వంత్, యాదాసు రామ్,బోడిగే శ్రవణ్, కంబాలపల్లి ప్రవీణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.







# కోదాడలో సెప్టిక్ ట్యాంక్‌ల నయదందా

**కంపు కొడుతున్న సెప్టిక్ ట్యాంక్ ల యజమానుల వ్యాపారం**

**బయటకు చెప్పుకోలేని కోదాడ ప్రజలు, ఇదే అదునుగా చూసుకొని బ్లాక్ మెయిలింగ్ వ్యాపారం**



**కోదాడ టౌన్,అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):**

మీ సెప్టిక్ ట్యాంక్ నిండినద అయితే మా నెంబర్ కు ఫోన్ చేయండి అంటూ.. గోడలపై వాల్ రైటింగ్ వ్రాస్తూ ప్రచారం చేస్తూ ఉంటారు, కోదాడ పట్టణంలో సెప్టిక్ ట్యాంక్ నిండిందని మీరు ఎన్ని నంబర్లకు ఫోన్ చేసిన ఒక వ్యక్తి మాత్రమే లీడ్ చేస్తాడు. అతనే తనకు నచ్చిన రేటు ఫిక్స్ చేస్తాడు. ఈ నేపథ్యంలో... ముందుగా మీరు ఫోన్ చేసిన సెప్టిక్ ట్యాంకు యజమాని వచ్చి చూసుకుంటాడు. అనంతరం తనకు ఇష్టం వచ్చిన రేటు 5000 రూపాయలుగా ఫిక్స్ చేసి వెళ్తాడు. అదేంటి గత సంవత్సరం 1500 మాత్రమే ఉంటే మీరు 5000 చెప్తున్నారు ఏంటి అని ఇంటి యజమాని ప్రశ్నించగా, ఈ పని ఎవరు చేయడం లేదంటూ.. మీకు ఇష్టమైతే క్లిన్ చేస్తాం, లేకుంటే మీరే కంపు కొట్టి మీరే చావండి అంటూ సెప్టిక్ ట్యాంక్ యజమాని చెప్పి వెళ్ళిపోతారు. ఈ క్రమంలో వేరే సెప్టిక్ ట్యాంక్ యజమానిని ఫోన్ ద్వారా సంప్రదించగా అతను 6000 రూపాయలు చెప్తాడు. కంగుతున్న ఇంటి యజమాని ఇదేంటి అని ప్రశ్నించగా మీ దగ్గరకు ఎవరైనా వచ్చారా అయితే వారితోనే క్లిన్ చేయించుకోండి, మేము ఎవరము అక్కడికి వచ్చేది లేదు అని చెప్పేస్తారు. అప్పటికే ఇంటి యజమాని పేరు ఫోన్ నెంబరు మరియు వీధితో సహా అడ్రస్ వారి వ్యక్తిగత సెప్టిక్ ట్యాంకు సిండికేటు గ్రూపులలో హల్చల్ అయితది. ఇక ఆ ఇంటి యజమాని వైపు ఎవరు వెళ్లకుండా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయడం కోసం రేటు ఇంకా పెంచుకుంటూ బ్లాక్ మెయిలింగ్ చేస్తూ ఉంటారు. ఇలా ప్రజలను మోసం చేస్తున్న సెప్టిక్ ట్యాంకు యజమానులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోదాడ నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

# వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా యర్రా శ్రీనివాసరావు నియామకం





**కోదాడ టౌన్,అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణానికి చెందిన యర్రా శ్రీనివాసరావు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. ఆదివారం హైదరాబాదులో రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన సంఘ ప్రతినిధులతో జరిగిన ఆ సంఘ జాతీయ సదస్సులో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అఖిల భారత వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదగా యర్రా శ్రీనివాసరావు జిల్లా వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వైశ్య ఫెడరేషన్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ సంఘ పరంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేందుకు శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తాకు రాష్ట్ర జనరల్ సెక్రటరీ పబ్బా చంద్రశేఖర్ గుప్తా, కోటగిరి దైవ దేనం, కట్టా రవి సంఘ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మోతె రైతు ఉత్పత్తిదారుల సంఘంపై వచ్చిన వార్తలు అవాస్తవం .....

**తప్పుడు వార్తలతో సంఘ ప్రతిష్టను దెబ్బతియొద్దు...**

**చైర్మన్ బొక్క ఉపేందర్ రెడ్డి**

**మోతె అక్టోబర్ 26( ప్రజా జ్యోతి ):**



మోతె రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సంఘంలో అవినీతి జరిగిందని కొన్ని వార్త పత్రికల్లో ప్రచారమైన వార్తలు పూర్తిగా అసత్యమని ఆ సంఘం చైర్మన్ బొక్క ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ప్రకటనలో మాట్లాడుతూ, "మా సంఘం వ్యవహారాలు పూర్తిగా పారదర్శకంగా సాగుతున్నాయని. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం ఆడిట్ నిర్వహించి, అన్ని రికార్డులను అధికారులకు సమర్పిస్తున్నాం" అని తెలిపారు.ప్రతి రెండు నెలలకోసారి డైరెక్టర్ల సమక్షంలో మీటింగ్ నిర్భహించి ప్రతి అంశాన్ని చర్చించుకుంటూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సేవలందిస్తున్నామని ఆయన చెప్పారు. అవాస్తవ ప్రచారాలతో రైతు సంఘ ప్రతిష్టను దెబ్బతీయాలనే ప్రయత్నాలు చేయడం సరికాదని ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# కబ్జా వలలో నర్సింగ్ భట్ల గంగాదేవి చెరువు అండ్ కొత్తచెరువు

**అంబటి అంజయ్యా రెండు ఎకరాలు చెరువు భూమి కబ్జా**

**సొసైటీ సభ్యులను బెదిరిస్తూ, దురుసుగా మాట్లాడుతూ**

**మత్స్య సహకార సంఘానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడు**

**తక్షణమే చెరువు భూమిని వదిలి వెళ్లాలి**

**నర్సింగ్ బట్ల మత్స్య శాఖ సహకార సొసైటీ**

**నల్గొండ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)**

మత్స సహకార సంఘం నర్సింగ్ భట్ల ఆధీనంలో ఉన్న గంగాదేవి చెరువును సొసైటీ సభ్యుడైన అంబటి అంజయ్యా రెండు ఎకరాలు మేర కబ్జా చేసుకొని, ప్రైవేట్ చేపల చెరువును ఏర్పాటు చేసుకొని సొసైటీ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసుకుంటూ అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ మత్స్య సహకార సంఘానికి విరుద్ధంగా



ప్రవర్తిస్తున్నాడు. దీనికి ప్రధాన కారణం ప్రస్తుతం ఎలక్టెడ్ బాడీ లేకపోవడంతో అదును చూసుకొని చెరువులు కబ్జా చేయడం జరిగింది. అధికారులు అతనిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని చెరువును ఆక్రమించుకున్న వారి నుండి విముక్తి కలిగిస్తారని,అదేవిధంగా315 ఎకరాల 4 గుంటలు గల గంగాదేవి చెరువును,కొత్త చెరువు 225 ఎకరాల 28 గుంటలు సొసైటీ పరిధిలో ఉన్న చెరువులను ఆక్రమించుకున్న వారు తక్షణమే చెరువు భూమిని వదిలి వెళ్లాలని లేకపోతే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవడానికి మత్స్య శాఖ సహకార సొసైటీ ముందుంటుందని మాజీ అధ్యక్షుడు గుండు వెంకటేశం, మాజీ సెక్రటరీ గుండు శ్రీను,గుండు సాయిలు, సభ్యులు గుండు ఆంజనేయులు, అంబటి వెంకటేశం ,బొమ్మం బోయిన సత్యనారాయణ,అంబటి సత్తయ్య మరియు సభ్యులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము.



# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



వలిగొండ అక్టోబర్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల ఉపేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు కందుల పెంటయ్య ముత్తీ లింగమ్మ జ్ఞాపకార్థంతో ఆయన మనువడు కందుల నాగరాజు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుల ప్రవీణ్,భాస్కర్,దుబ్బ మహేష్,కందుల శేఖర్,కందుల ఉపేందర్,వంశీ,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

# చెస్ పోటీలకు ఎంపికైన మునగాల విద్యార్థి



మునగాల అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)

సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎస్)ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చదరంగం క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మునగాల మండల కేంద్రానికి చెందిన వల్లోజు శ్రీహర్ష అండర్ 17 బాలురు విభాగంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చదరంగం పోటీలకు ఎంపికయ్యాడు. శ్రీహర్ష తేజవిద్యాలయ (కోమరబండ) పాఠశాల లో 8వ తరగతి చదువుతున్నాడు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనే అవకాశం పొందిన శ్రీహర్షాను ప్రిన్సిపాల్ రమాదేవి, చెస్ మాస్టర్ నరసింహారావు ,ఉపాధ్యాయులు అభినందించారు. శ్రీ హర్ష తోపాటు ఇంకా ఇద్దరు విద్యార్థులు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు.

# ప్రమాదవశాత్తు కరెంట్ కట్టర్ జారి పడి వ్యక్తి మృతి

గరిడేపల్లి,అక్టోబర్ 25(ప్రజా జ్యోతి) :

ప్రమాదవశాత్తు కరెంట్ కట్టర్ జారి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగింది.ఎస్ఐ చలిగంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామానికి చెందిన చల్ల తిరుపతి రావు(38) రాయి కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తుంటాడు. జీవన వృత్తి లో భాగంగా ఆదివారం నాడు గరిడేపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఓ బండ కరెంట్ కట్టర్ తో కట్ చేస్తుండగా ఆయా కట్టర్ ప్రమాద వశాత్తూ జారి తొడ మీద పడడంతో తొడ భాగం తెగి తీవ్ర రక్త స్రావం జరిగింది.ఇది గమనించిన స్థానికులు అంబులెన్స్ ద్వారా మృతున్ని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించాడు.కాగా మృతునికి భార్య అంకమ్మ కలదు.మృతుడు చల్ల తిరుపతిరావు తల్లి చిట్టెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.

# రోడ్లకు మరమ్మత్తులు కరువు!!

## అడుగుకో గొయ్యి..

## గజానికో గుంత

## - రోడ్లు కావు మృత్యు మార్గాలు... మండలంలో అధ్వాన్నంగా రోడ్లు

## - ఈ ప్రభుత్వంలోనైనా మోక్షం కలిగేనా?

## - మా రోడ్లను పట్టించుకోండి సారు..అధికారులకు వాహనదారుల వేడుకోలు



గుండాల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):

**అడుగుకో గొయ్యి గజానికో గుంత.. కనుచూపు మేర కంకరతేలిన దారి.. దుమ్ము, ధూళితో కన్పించని రోడ్లు.. ఇదీ గుండాల మండలంలోని రహదారుల దుస్థితి .**



అధ్వానంగా మారిన రోడ్లపై ఒక్క కిలోమీటర్ దూరం ప్రయాణిస్తే చాలు ఒళ్లు హూనమవ్వడం ఖాయం. అంతేనా, వర్షాకాలం వచ్చిందంటే చెరువులను తలపించే రోడ్లతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి కావాల్సిందే. అప్పుడు గుంత ఎక్కడుందో దారి ఎక్కడుందో కనుక్కోవాల్సిన పరిస్థితి.

### రోడ్ల దుస్థితి ఎలా ఉందో? ఇప్పుడు చూద్దాం.

కొత్త రోడ్ల సంగతి దేవుడెరుగు. కనీసం పాడైపోయిన రోడ్లను మరమ్మత్తులు చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుంటే ఇక ప్రజల ప్రాణాలకు దిక్కెవరు. తాము పన్నుల రూపంలో చెల్లించిన డబ్బులతోనైనా కనీసం రెండేళ్ల కొసారైనా మరమ్మతులు, కొత్త రోడ్లు వేస్తే బాగుండని ప్రజలు అంటున్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా తయారైంది గుండాల మండలంలోని రోడ్లు పరిస్థితి అద్వానంగా మరి వాహనదారులకు నరకం చూపుతున్నాయి దశాబ్దాల క్రితం వేసిన రోడ్లు మరమ్మత్తులకు నోచుకోక గుంతల మయంగా మారి దర్శనమిస్తున్నాయి గుండాల, గంగాపురం, సీతారాంపురం, మరిపడిగా,వెల్మజాల గ్రామాల మధ్య అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రజలకు ప్రయాణం నరకంగా మారింది. మండలంలోని 20గ్రామపంచాయతీలకు గాను ఏ ఒక్క రోడ్డు కూడా సరిగా లేకపోవడంతో రోడ్ల మీద ప్రయాణం చేయాలంటేనే భయంకర పరిస్థితుల్లో ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఒక్కోసారి పెద్ద వాహనాలు వచ్చినప్పుడు టైరు ఎక్కినప్పుడు కంకర రాళ్లు లేచి వాహనాదారులకు తగిలి గాయాలపాలవుతున్నారు. వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వెళ్లాలన్నా వెళ్లలేని పరిస్థితి ఎదురవుతోంది. ఏ రోడ్డు చూసినా అదే పరిస్థితి .. ప్రయాణం కష్టం గుంతలు, కంకర తేలడంతో పాటు వర్షపు నీరు నిలిచి రోడ్లు చెరువుల్లా మారడం వల్ల ప్రయాణం నరకంగా మారింది.



మండలంలోని వివిధ గ్రామాలలో రోడ్లపై ఫీటు లోతు గుంతలు పడడమే కాకుండా రోడ్డు పొడవునా కంకర తేలింది. గంగాపురం వెల్మజాల గ్రామాల వద్ద రోడ్లు చాలా వరకు దెబ్బ తిన్నాయి ఇక్కడ తరచూ ఆక్సిడెంట్లు జరుగుతున్నాయి రాత్రి వేళలో గుంతలు ఏర్పడక బండ్లు కింద పడుతున్నాయి యాక్సిడెంట్ల కారణంగా వాహనదారులు గాయాలపాలవుతున్నారు. పాలకుల నిర్లక్ష్యంతో రోడ్లన్నీ అధ్వానంగా మారాయని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి ఆరోపించారు. గుండాల నుంచి గంగాపురం, రామారం నుంచి వెల్మజాలకు వెళ్లే రోడ్లు గుంతలమయం అవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# టాప్రా నూతన డివిజన్ అధ్యక్షుడి గా సత్యనారాయణ

## పెన్షనర్ల వాలిడేషన్ చట్టని రద్దు చేయాలి

**మిర్యాలగూడ, అక్టోబర్ 26,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మిర్యాలగూడ డివిజన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.







డివిజన్ అధ్యక్షుడుగా జీ. సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా పి. రామవతారం, ఆర్ జ్ఞానేశ్వర్ రెడ్డి,స్వరూప రాణి,ప్రధాన కార్యదర్శిగా పులి కృష్ణమూర్తి,సహాయ కార్యదర్శులుగా ఎం. లక్ష్మీనారాయణ,పి. మాధవరెడ్డి,వై.దుర్గారాణి, కోశాధికారిగా కేశవులు, కార్యవర్గ సభ్యులుగా ఈ వెంకటరమణారెడ్డి, ఇజాజ్ అహ్మద్, రామ్ చంద్రు, ఏం రేణుక, నాగువంచ నరసింహారావు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు, ఆల్ పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని,సంఘం బలోపేతానికి పాటు పడతానన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎల్ అరుణ మాట్లాడుతూ పాత పెన్షన్ దారులకు బెనిఫిట్స్ ఇవ్వకుండా, కొత్తగా రిటైర్మెంట్ అయిన వారికి మాత్రమే బెనిఫిట్ ఇస్తామని కేంద్ర ప్రభుత్వం వాలిడేషన్ చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. 2026 లో వచ్చిన ఈ చట్టం వలన పాత పెన్షన్ దారులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ బకాయిలు చెల్లించాలని, పెన్షన్దారులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. సివిపి మినహాయింపులను 12 సంవత్సరాల కుదించాలన్నారు. 398 వేతనంతో పనిచేసిన టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్ ఇచ్చి బెనిఫిట్స్ ను ఈ కుబేర్ లో చెల్లించాలన్నారు. ఈ సమస్యలపై పెన్షనర్లు ఐక్యంగా ఉండి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నూకల జగదీష్ చంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యుడు వాడపల్లి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, పులి కృష్ణమూర్తి, రామ అవతారం, మల్లు గౌతమ్ రెడ పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు

**కోదాడ టౌన్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో విద్యుత్ స్తంభాలకు వివిధ కంపెనీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేబుల్ లతో పలు ప్రమాదాల సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. సదరు కేబులు నిర్వాహకుల వివరాలు మున్సిపల్ అధికారులకు కానీ విద్య శాఖ అధికారులకు గాని తెలవకపోవడంతో ఎవరిని సంప్రదించాలో తెలియకపోవడంతో అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు వివరిస్తున్నారు .పట్టణంలో ప్రధాన రహదారితో పాటు పలు వీధులలో తో పాటు పలు వీధులలో ఈ కేబుల్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కేబుల్ లో ఒక క్రమ పద్ధతిలో లేకపోవడంతో పాటు విద్యుత్ స్తంభాలకు తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడంతో మలుపుల వద్ద వాహనదారులు అదేవిధంగా చిన్నారులు కేబుల్ తీగలను పట్టుకొని వేలాడేందుకు చేసే ప్రయత్నంలో గాయాల పాలవుతున్న సంఘటనలు చేసుకుంటున్నాయి .హైదరాబాదులో రామానంతపూర్ లో కేబుల్ కు విద్యుత్తు ప్రసాదం కావడంతో ప్రాణ నష్టం ఏర్పడిన సందర్భంగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తక్షణమే ప్రమాదం కారణమవుతున్న కేబుల్ లను తొలగించాలన్న అధికారులకు ఆదేశించినప్పటికీ అమలు చేయడంలో మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువులు విమర్శిస్తున్నారు . కేబుల్ నిర్వాహకుల వివరాలు తెలుసుకునేందుకు సైతం అధికారులు ప్రయత్నించకపోవడం పట్ల పలువులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సదరు కేబుల్ లను విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేస్తున్నందున అటు విద్యుత్ శాఖకు మున్సిపల్ శాఖకు అందవలసిన రుసుము చెల్లించాల్సి ఉన్న ఆ దిశగా అధికారులు ప్రయత్నం చేయకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనం అని పలువురు పేర్కొంటున్నారు .దీంతోపాటు విద్యుత్ స్తంభాలకు ఇస్తానుసారంగా కేబుల్ బండిలు తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడంతో విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఏర్పడినప్పుడు విద్యుత్ సిబ్బంది పోలు ఎక్కేందుకు పలు పాట్లు పడుతున్నట్లు విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .తమకు జరుగుతున్న అసౌకర్యాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తమకు తిప్పలు తప్పడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పలు ప్రమాదాలకు కారణమైతున్న కేబుల్ ప్రభావితంగా ఉండేందుకు ఉంచేందుకు క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ప్రధానంగా విద్యాసంస్థల వద్ద విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన కేబుల్ లను చిన్నారులకు ఎలాంటి ప్రమాదం సంభవించకుండా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



# అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక

### కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):**

మునగాల మండలం ఆకుపాముల గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆలయం గ్రామ ప్రజల





ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని, భక్తి శ్రద్ధతో నిర్మితమైన ఈ దేవాలయం గ్రామ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు. ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భక్తి శ్రద్దలతో, ఉత్సాహంతో వేడుకలను విజయవంతం చేశారు. సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కేశగాని వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్, సొసైటీ చైర్మన్ దేవాలయ ప్రధాన కార్యదర్శి రామీ రెడ్డి , మునగాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మాజీ జెడ్పిటిసి సుంకర అజయ్ కుమార్, మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ , మాజీ ఎంపిటిసి చింతల శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు, నారాయణ, రషీద్ తదితరులు సమన్వయ పూర్వకంగా నిర్వహించారు.

## గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ ఎన్నిక

### రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ధనియాకుల శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక.

**పెన్ పహాడ్ అక్టోబర్ 26. (ప్రజా జ్యోతి):**



గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన ధనియాకుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మహబూబాద్ జిల్లా గార్ల పట్టణంలో నిర్వహించిన గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ కమిటీ రాష్ట్ర ఐదవ రాష్ట్ర మహాసభలో ఆయన ఎన్నిక కావడం జరిగింది. శ్రీనివాసును ఉమ్మడి నల్లగొండ జిల్లా జిపి వర్కర్ల యూనియన్ సభ్యులు తదితరులు అభినందించారు

# ధర్మ పరిరక్షణ కోసమంటూ... మిర్యాలగూడ నుండి వాడపల్లి కి స్వాముల పాదయాత్ర





**మిర్యాలగూడ,అక్టోబర్ 26, ( ప్రజా జ్యోతి ):**

సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీ హిందువు దైవ భక్తితో పాటు దేశ భక్తి పెంపొందించుకోవాలని ప్రముఖ వాస్తు సిద్ధాంతి మామిడి సత్యనారాయణ యాదవ్ అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ సంకల్పంతోమిర్యాలగూడ శ్రీ ధర్మశాస్త్ర పీఠం ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ పేట అయ్యప్ప ఆలయం నుండి వాడపల్లి శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి ఆలయానికి మాల ధారణ స్వాములు పాదయాత్ర చేపట్టారు.పాదయాత్ర స్వాములకు ఈదుల గూడ చౌరస్తా వద్ద ఆయన స్వాగతం పలికి మాట్లాడారు. దేవుని మీద భక్తి ఉంటే సరిపోదని హిందూ ధర్మ ప్రాధాన్యత, ఆచార సంప్రదాయాలు పాటిస్తూ వాటిని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ధర్మమే దైవమని ధర్మం పాటించినప్పుడే దేశం ప్రజలుబాగుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొంగరి వెంకటరమణ, శివాజీ హిందూ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఆవార్డు లు సాధించిన పతంజలి నిత్య యోగ సాధకులకుఅభినందనలు



**మిర్యాలగూడ.అక్టోబర్ 26, ( ప్రజాజ్యోతి ):**

పట్టణంలోని పతంజలి నిత్యయోగ సాధకులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రదర్శన అవార్డు దక్కినట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి కోలా సైదులుముదిరాజ్ ఆదివారం తెలిపారు. ఇటీవల నకిరేకల్ పట్టణంలో ఆనందోబ్రహ్మ రాష్ట్ర స్థాయి యోగా ప్రదర్శన పోటీలు జరగ్గా, చైతన్య నగర్ పతంజలి యోగా సంస్థ సాధకులు ఎం.రమ, దోమలపల్లి సౌమ్య,హన్షిత్, మోక్షిత్ లు ఉత్తమ ప్రదర్శనలతో విజేతలుగా నిలిచారు. వీరికి సంస్థ ప్రతినిధులు మెడల్స్, సర్టిఫికేట్లు, ట్రోఫీలు అందజేయగా మిర్యాలగూడ యోగా శిక్షకులు, క్లబ్ సభ్యులు ఆదివారం అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దోమలపల్లి నాగయ్య, దుస్స శ్రీనివాస్, సింగు రాంబాబు, తవుడోజు పిచ్చయ్య, ఎం సరిత, ఎస్ విజయ, పి అరుణ బి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను నేపథ్యంలో ధాన్యం రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తడిసిన దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తీసుకురావద్దు

## విద్యుత్తు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న లోతట్టు ప్రదేశాలకు ప్రజలు వెళ్ళవద్దు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ అక్టోబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రానున్న 2,3 రోజులు "మొంత" తుఫాన్ ప్రభావం నల్గొండ జిల్లాలో తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ విషయంపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిందిగా ఆమె అధికారులు ఆదేశించారు. ఆదివారం ఆమె ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న 2,3 రోజులు రాష్ట్రంలోని 6 జిల్లాలో "మొంత" తుఫాను కారణంగా ఒక మాదిరి వర్షాలు మొదలుకొని, భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, అందులో నల్గొండ జిల్లా కూడా ఉందని, అందువల్ల జిల్లాలోని లోతట్టు ప్రాంతాలలో కిందికి వేలాడేవిద్యుత్ వైర్లు, వంగిన విద్యుత్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్ల వల్ల ప్రమాదం ఉన్నందున వద్దకు ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తడిసిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. రానున్న మూడు రోజులు తహసిల్దారులు వారు పని చేసే కార్య స్థానాలలోనే ఉండాలని, ఒకవేళ ఇదివరకె సెలవు దరఖాస్తు చేసి ఉంటే సెలవులన్నీ రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి వెంటనే మిల్లుకు పంపించాలని ఆదేశించారు. తహసిల్దార్లు వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేయడమే కాకుండా, నాణ్యత కలిగిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు లారీలను సిద్ధం చేసుకోవాలని, ఈనెల 27 మధ్యాహ్నం నుండి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని సెంటర్లలో ఉండకుండా తక్షణమే పంపించాలని, ఇందుకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. "మొంత" తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా ఉండేలా గ్రామ పాలనాధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏజెన్సీలు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరణ పట్ల నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కొన్న ధాన్యానికి సంబంధించి ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు చేయాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, మార్కెటింగ్ ఏ డి ఛాయదేవి తదితరులు టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు.



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు బీసీ సంఘాల మద్దతు..

**హైద్రాబాద్**

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు బీసీ సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఉన్నత విద్యావంతుడైన బహుజన బిడ్డపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'రౌడీ షీటర్' అని ముద్ర వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కేసీఆర్ తన వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకుని, బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పలు బీసీ సంఘాల నేతలతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. సామాజిక కార్యకర్త అయిన నవీన్ యాదవ్‌పై ఏ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఉందో కేసీఆర్ స్పష్టమైన ప్రకటన చేయాలని సవాల్ విసిరారు. బీసీలంటే కేసీఆర్‌కు లెక్కలేదని, వారిని మోసగించడంలో బీఆర్ఎస్‌కు సాటిలేదని విమర్శించారు .కేసీఆర్ పెంచి పోషించిన బీఆర్ఎస్ పార్టీ నేతలే అసలైన రౌడీలు, దోపిడీదారులు, భూ కబ్జాదా రులని జాజుల ఆరోపించారు. ఓటు అనే ఆయుధంతో ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీలను రాజకీయంగా బొంద పెట్టడానికి బీసీ సమాజమంతా సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆ రెండు పార్టీలను బీసీల ంతా ఏకమై చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాకారం కావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ తెలిపారు. నవంబర్ 1వ తేదీన లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్‌లో ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన కోరారు.